
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
4 జులై 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



ఢిల్లీలోని ఇందిరాగాంధీ విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బుధవారం స్వాగతం పలికిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, సహచర పార్లమెంట్ సభ్యులు





# విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి

విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట - ప్రభుత్వ హాస్టళ్లల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి

రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా, వసతులు పరిశీలన

ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్‌లతో కలిసి భాగ్యనగర్‌లో బధిరుల పాఠశాల సందర్శన

8 లో...

# నా కోసం కష్టపడ్డారు.. మీకు అండగా ఉంటా



అత్యధిక మెజార్టీ అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు

ఒంగోలు అభివృద్ధిలో మీరందరూ భాగస్వామ్యం కావాలి

ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

కూటమి నేతల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నా కోసం కష్టపడ్డారు.. ఒంగోలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజార్టీని అందించి చరిత్రను తిరగరాశారు.. మీకు అన్నీ విధాలుగా తాను అండగా ఉంటానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ కూటమి నేతలకు భరోసాను ఇచ్చారు. ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హల్ నందు టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి, జనసేన నాయకులు, బిజేపి నాయకులతో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడారు. ఈ సందర్భంగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మీరు కష్టపడి పని చేయడం వలనే ఒంగోలులో ఇంత భారీ మెజార్టీ వచ్చింద న్నారు. ప్రతీ ఒక్కరికి నా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో మాదిరి కాకుండా ఈసారి మీ అందరని ఆర్థికంగా సామజికంగా మిగతా 3లో





# కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తమీమ్ అన్సారియాను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఒంగోలు అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.



# ఉపాధి పనుల్లో నాణ్యత, సత్వరం పూర్తికి చర్యలు

ఉపాధి కూలీల సంఖ్య పెరిగేలా ప్రత్యేక దృష్టిసారించాలి

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా డ్వామా అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ చట్టం కింద చేపట్టే పనులలో నాణ్యత, సత్వరం పూర్తి చేయుట ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. బుధవారం ఆమె జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా అధికారులతో ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. డ్వామా ఆధ్వర్యంలో వ్యవసాయ - అనుబంధ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆమె ఆరా తీశారు. జిల్లాలోని కూలీలకు లభిస్తున్న రోజువారీ వేతనం, రాష్ట్ర స్థాయిలో లభిస్తున్న రోజువారీ సగటు వేతనం, జిల్లాలో కల్పిస్తున్న పని దినాల సంఖ్య, రాష్ట్ర స్థాయిలో సగటు పని దినాల సంఖ్య తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ విషయాలలో రాష్ట్ర సగటు కంటే, జిల్లా సగటు మెరుగ్గా ఉండేలా పని చేయాలని స్పష్టం చేశారు. కేవలం పూడికతీత పనులకే పరిమితం కాకుండా స్థానిక అవసరాలను గుర్తించి మిగతా 3లో

# గొడవలకు దూరంగా ఉండాలి: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పచ్చని పల్లెళ్లలో వివాదాలు సృష్టించాలని చూస్తే సహించేది లేదని, ఎన్నికల సమయాలలోనే పార్టీల నాయకులు రాజకీయం చేయాలని ఎన్నికల అయిపోయిన అనంతరం అన్ని పార్టీల కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి స్నేహబంధంగా ఉండాలని, గొడవలకు దూరంగా ఉండాలని అన్నారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు.బాపట్ల మండలం పోతురాజు కొత్తపాలెం టిడిపి నాయకులు మొక్కులు తీర్చుకునే క్రమంలో వైసిపి నాయకులు టిడిపి నాయకులపై దాడులు చేయడంతో టిడిపి నాయకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులైన క్షతగాత్రులను బాపట్ల ఎమ్మెల్యే



నరేంద్ర వర్మ రాజు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైకాప నాయకులు,కార్యకర్తలు అల్లర్లు సృష్టించాలని చూసిన వివాదాలు అయ్యేవిధంగా రెచ్చకొట్టిన అటువంటి వారిపై పోలీసులకు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజలందరూ ఏటువంటి వివాదాలలో పాల్గొకుండా స్నేహభావంతో ప్రతి ఒక్కరు మెలిగి ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. అలా కాదని టిడిపి నాయకులు పై దాడులు చేసిన,టిడిపి వాళ్ళను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిం చిన సహించేది లేదన్నారు. బాధితులను పరామర్శిం చిన అనంతరం జరిగిన వివాదంపై పూర్తిస్థాయి సమా చారం అందించాలని పోలీసులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పర్యవేక్షణ చేయాలని పోలీసులకు సూచించారు.

## తిరుపతికి కాలినడకన పాదయాత్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గంలో నక్క ఆనందబాబు అధిక మెజార్టీతో గెలిచినందుకు తిరుపతికి పాదయాత్ర చేస్తూ బయలుదేరిన రాష్ట్ర అధికార ప్రతినిధి మధుసూదన్ బాపట్ల నియోజకవర్గం నుండి 28 వేల మెజార్టీతో నరేంద్ర వర్మ ఎమ్మెల్యేగా గెలిచినందుకు తిరుపతికి పాదయాత్ర చేస్తున్న సురేష్ వర్మ, గోపి,వెంకన్న వీరందరికీ స్వాగతం పలికి క్షేమంగా వెళ్లి రావాలని కోరా రు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ,మహిళా కమిటీ సభ్యులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్య కర్తలు.

## ఎంఇఓగా పులి లాజరు నియామకం



నగరం, మేజర్‌న్యూస్: నగరం మండల ఇన్‌చార్జి మండల విద్యాశాఖాధికారి-lగా పులి లాజరు నియమితు లయ్యారు. ఇప్పటి వరకు ఎంఇఓగా పనిచేసిన కె. హరిబాబు ఉద్యోగ విరమణ చేయటంతో ఏర్పడిన ఖాళీలో ఈయన పూర్తి అదనపు బాధ్య తలు నిర్వహిస్తారు. లాజ రు చెరుకుపల్లి, భట్టిప్రోలు మండలాలకు ఎంఇఓగా వ్యవహరిస్తున్నారు. ఈయన నియామకం పట్ల ఉపాధ్యా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## పంట పొలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలోని పెసర్లంక గ్రామంలో పంట పొలం వద్ద చోటు చేసుకున్న సంఘటనా స్థలాన్ని రేపల్లె బిఎస్పి మురళీకృష్ణ బుధవారం సందర్శించారు.పెసలంక గ్రామానికి చెందిన యన్నం సురేష్ పై అదే గ్రామానికి చెందిన అగ్రకులస్తులు సురేష్ కు చెందిన పొలంలో అక్రమంగా రోడ్డు ఏర్పాటు చేస్తున్నారు.తన పొలంలో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేయడానికి అడ్డగించిన సురేష్ కుటుంబం పై గత పది రోజుల క్రితం దాడి చేయగా జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసు స్పందించక పోవడంతో ఎస్సీ ఎస్టీ కమిషన్ ను సురేష్ ఆశ్రయించగా కమిషన్ ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పి టి మురళీకృష్ణ సంఘటన జరిగిన పొలాలను పరిశీలించారు.పూర్తిగా విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు బాధితుడు సురేష్ పేర్కొన్నారు.

## ఎంపీడీవో ను సత్కరిస్తున్న సిబ్బంది



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో వేమూరు మండలం ప్రథమ స్థానంలో నిలిచినందుకుగాను వేమూరు మండల పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది,ఎంపీడీవో శేషగిరిరావును బుధవారం ఘనంగా సత్కరించారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తొలి రోజునే 96 శాతానికి పైగా పంపిణీ చేసి,వేమూరు మండలం బాపట్ల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.అదేవిధంగా మండలంలో వరాహపురం గ్రామపంచాయతీ తొలి రోజున నూరు శాతం పంపిణీ పూర్తయినందున పంచాయతీ కార్యదర్శి సునీతను సత్కరించి అభినందించారు.

## రైతులకు ఉత్తమ సేవలు ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

నగరం, మేజర్‌న్యూస్: రైతులకు ఉత్తమ సేవలందించటమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి పనిచేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి రైతు సేవా కేంద్రంలో సబ్సిడీ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా విత్తనాలు అందుబాటులో ఉంచామ న్నారు. మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండుగలా జరుపుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రాయితీలను అందిస్తుం దన్నారు. కవులు రైతులు సిసిఆర్‌సి పంట సాగు హక్కు పత్రాలు తీసికోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్‌పీటీసీ మాన్యం నాగమణి, బెల్లంవారిపాలెం సర్పంచ్ పరిశా శివరాం బాబు,



మాజీ ఎంపీటీసీ వెలగపూడి రవిప్రసాద్, టిడిపి నాయకులు శ్రీనివాసరావు, గుడారంకయ్య, మండల విఏఏలు, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లు స్వయంప్రతిపత్తి హెూదాలో బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గత నాలుగు దశాబ్దాలకు పైగా ఆంధ్రప్రదేశ్ లో తనకంటూ సాంకేతిక విద్యారంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సాంకేతికరంగ విద్యార్థినీ విద్యార్థులకు బంగారు బాటలు వేస్తూ అందరి మన్ననలను అందుకుంటోంది. నాక్ ఏ ప్లస్, ఎన్ బి ఏ అక్రిడిటేషన్ ను సాధించి తన సాధికారత చాటుకుంది.టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరము నిర్వహించేటువంటి సర్వేలో బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల జాతీయ స్థాయిలోనూ, రాష్ట్ర స్థాయిలోనూ ప్రత్యేక గుర్తింపును పొందింది.జాతీయస్థాయిలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో 165 వ స్థానం లోను ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎనిమిదవ(8) స్థానం లోను,పరిశోధనా పురోభివృద్ధి లో నాలుగవ స్థానంలోనూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నిలవటం విశేషం.బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ స్టేటస్ ను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు పది సంవత్సరాలు పొడిగించారు.ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్




కళాశాలకు పూర్వ వైభవం సంతరించు కోవటం చాలా సంతోషంగా ఉందని, అందరి సమిష్టి కృషితో ఈ విజయాలను సాధించామని అన్నారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మానం నాగేశ్వరరావు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది అందరికి తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. షేక్ నజీర్ మాట్లాడుతూ ఇటీవల బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల సాధించిన విజయాలు మరింత బాధ్యతను పెంచాయని, భవిష్యత్తులో చక్కటి సమన్వయంతో మరెన్నో విజయాలను సాధిస్తామని అన్నారు.

## అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే ఆనందబాబు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో మండల రెవెన్యూ కార్యాలయంలో బుధవారం పలు శాఖల అధికారులతో వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని ఓలేరు,పల్లి కోన గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పలు సమస్యలను ఆనందబాబుకు వివరించారు.ఈ సమస్యలను తహసీ ల్దారు మునిలక్ష్మి సమక్షంలో వాటిపై సవి వరంగా సమీక్ష నిర్వహించి, పరిష్కారాన్ని కనుగొనాలని ఆయన అధికారులకు ఎమ్మెల్యే ఆనందబాబు సూచించారు.ఈ సమావేశంలోఎంపీడీవో జేబివి మల్లికార్జునరావు.ఈవో పి ఆర్ డి ఊహారాణి,మైనింగ్ అధికారులు,పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలోని అద్దేపల్లి వెళ్లారు.గ్రామానికి చెందిన గార్యాల అచ్చయ్య కుమారుడు కోటయ్య ఇటీవల కృష్ణా నదిలో ప్రమాదవశాత్తు నీటిలో



మునిగిపోయి మరణించిన నేపథ్యంలో వారి ఇంటికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5న జంప్ రోప్ జిల్లా జట్ల ఎంపిక

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5న కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జంప్ రోప్ సెలక్షన్స్ జరుగుతాయని జంప్ రూప్ సెక్రటరీ కే.గోపీనాథ్ బుధవారం తెలిపారు. ఈ పోటీలు 12-14 ఏళ్ల బాలబాలికలకు జరుగును.ఈ పోటీల్లో పాల్గొను విద్యార్థులు సెప్టెంబర్ 30వ తేదీ నాటికి 14 ఏళ్లు లోపై ఉండాలి. 5వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు కరేడు పాఠశాల పి.డి శ్రీనివాసులు సెల్ నెంబర్ 9704330345 సంప్రదించాలి. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 13, 14 తేదీల్లో నంద్యాలలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు మహారాష్ట్ర నాసిక్‌లో జరుగు జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని సెక్రటరీ తెలిపారు. పోటీల్లో పాల్గొను విద్యార్థులు డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్‌తో రావలసిందిగా ఆయన కోరారు.

## నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్

దర్శి, మేజర్‌న్యూస్: వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం నిర్వహించే సదరం స్లాట్ బుకింగ్ శిబిరాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయని యంపిడిఓ హనుమంత రావు తెలిపారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ ఓ ప్రకటన విడుదల చేసిందని యంపిడిఓ తెలిపారు. జులై నుంచి సెప్టెంబర్ వరకు వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అందుకోసం మీసేవా, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ముందస్తు స్లాట్లను బుక్ చేసుకోవచ్చని ఎం.డి.ఓ కోరారు.

## 6ఏ కేసు నమోదు చేసిన తహశీల్దార్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారిపై అక్రమంగా డీజిల్ అమ్మ్ము తున్న ముగ్గురిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తహశీల్దార్ చంద్రారెడ్డి బుధవారం తెలిపారు. కోటు సురేంద్ర 130 లీటర్లు, కట్టా చెంచురామయ్య 2800 లీటర్లు, కలికి వాయి కోటేశ్వరరావు 210 లీటర్ల డీజిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. జాయింట్ కలెక్టర్ నుండి ఉత్తర్వులు వచ్చువరకు చాగొ ల్లులోని కె.వి.ఆర్ పెట్రోల్ బొంకుకు తరలించినట్లు తహశీల్దార్ తెలిపారు. తహశీల్దార్ తోపాటు డిప్యూటీ తహశీ ల్దా ర్ రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ బాజిరెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని భీమవరం మన్నేరు రేవు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లను స్థానిక ఎస్సై ఏ.బాజిరెడ్డి బుధవారం సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# 10 సెంట్లు స్థలం కబ్జా... ఆపై బెదిరింపులు

- పామూరు సెయింట్ మార్క్స్ స్కూల్ ప్రిన్సిపల్, ఫాస్టర్ జోషఫ్‌లపై చర్యలు తీసుకోండి
- ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్ళూరి విజయ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పామూరు పట్టణంలోని సెయింట్ మార్క్స్ స్కూల్ పక్కన సర్వే నం.205/4.206/4లో ఉన్న తెనాలి అన్నమ్మకు సంబంధించిన 10 సెంట్ల స్థలాన్ని స్కూల్ ప్రిన్సిపల్ జయ కుమార్, పాస్టర్ జోషఫ్‌లు కలిసి కబ్జా చేయాలని చూస్తున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్లూరి విజయ కుమార్ ఆరోపించారు. స్థలం వద్దకు వెళ్లిన అన్నమ్మ కోడలు జయ, మనవరాలు జ్యోతిర్మయిలపై స్కూల్ ప్రిన్సిపల్ ధౌర్జన్యానికి దిగుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని బుధవారం పత్రికా ప్రకటన ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నమ్మ బ్రతికి ఉన్నప్పుడు ఆ స్థలాన్ని తెలుగు బాప్టిస్టు చర్చికి వ్రాసి ఇచ్చారని, దొంగ కాగితం పుట్టించి దాని ఆధారంగా ఆ స్థలంలో చర్చిని నిర్మించాలని ప్రయత్నించిన ఫాస్టర్ జోషఫ్‌ను అప్పుడు స్థానిక ప్రజలు అడ్డుకున్నారు. ఆ స్థలాన్ని ఎలగైనా కబ్జా చేయాలనే ఆలోచనలతో స్కూల్ ప్రిన్సిపల్ జయ కుమార్ పన్నాగం పన్నారు. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న అన్నమ్మ కుమారుడు బాబురావు 2015 సంవత్సరంలో ఆ స్థలం వద్దకు వెళ్లిన ఆయన్ను స్కూల్ ప్రిన్సిపల్ జయ కుమార్ భయభ్రాంతులకు గురి చేసి అక్కడ నుండి పంపించి వేశారని తెలిపారు. బాబురావు వద్ద ఉన్న ఆధారాలను కూడా లాక్కొని కొట్టి తరిమేశారు. అప్పటి నుండి ఆ స్థలాన్ని సెయింట్ మార్క్స్ స్కూల్ వారు వాడుకుంటున్నారు. కబ్జాకు గురౌతున్న మాకు సంబంధించిన స్థలాన్ని మాకు ఇప్పించాల్సిందిగా తహశీల్దార్‌కు అన్నమ్మ కోడలు, మనవరాలు ఫిర్యాదు చేశారు. కాని ఎలాంటి స్పందన లేదు. బుధవారం స్కూల్ వద్దకు వెళ్లిన వారిపై స్కూల్ సిబ్బంది దాడికి ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. విద్యా బుద్ధులు చెప్పాల్సిన ప్రిన్సిపల్ స్థలాలను కబ్జా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రిన్సిపల్ జయ కుమార్, రౌడ్డా జోషఫ్‌ల నుండి బాధితులు అన్నమ్మ కోడలు, మనవరాలుకు ప్రాణ హాని ఉందని, పోలీసులు రక్షణ కల్పించాల్సిందిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పక్షాన కోరారు. విచారణ చేపట్టిన ఆ స్థలాన్ని హక్కుదారులైన అన్నమ్మ కోడలు జయ, మనవరాలు జ్యోతిర్మయిలకు ఇప్పించాల్సిందిగా విజయ కుమార్ ఉన్నతాధికారులను కోరారు.

## టెక్నాలజీని అందిపుచ్చుకొని రాణించాలి



దర్శి, మేజర్‌న్యూస్: టు వీలర్ మెకానిక్ వర్కర్స్ నూతన టెక్నాలజీని అంది పుచ్చుకొని మెకానికల్ రంగంలో రాణించాలని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కోరారు. దర్శిలో జాతీయ మెకానిక్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా పాల్గొన్న చైర్మన్ పిచ్చయ్య మాట్లాడుతూ మెకానిక్ సోదరులందరికీ జాతీయ మెకానిక్ డే దినోత్సవ శుభాకాంక్షలు చైర్మన్ పిచ్చయ్య తెలియచేశారు. మానవునికి టు వీలర్ వాహనం అనేది నిత్యవసర వస్తువుగా మారిపోయిందని, అలాంటి వాహనం ఏదైనా ఇబ్బంది కలిగితే మొదటిగా గుర్తొచ్చేది మెకానిక్ అని, పేద మధ్య తరగతి కుటుంబం వారు పెద్ద పెద్ద షోరూంలలో తమ వాహనాలను రిపేర్ చేయించుకోలేని పరిస్థితుల్లో ఇలాంటి చిన్న తరహా మెకానికల్ దగ్గర తక్కువ ఖర్చుతో తమ వాహనాలను రిపేర్ చేయించుకోవడం జరుగుతుందని, ప్రపంచం అత్యాధునిక టెక్నాలజీతో దూసుకుపోతుం దని, కావున ఇప్పుడున్న మెకానికల్ కూడా ఆ నూతన టెక్నాలజీని నేర్చుకుని బిఎక్స్ 6 వాహనాలను కూడా రిపేర్ చేసే విధంగా నైపుణ్యతను సాధించాలని కోరారు. ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నేను ఆదుకుంటానికి సిద్ధంగా ఉంటానని మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంకు ముందుగా ప్రభుత్వ వైద్యశాల వద్ద జండా చైర్మన్ ఎగురవేశారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకులు, వర్కరర్స్ పాల్గొన్నారు.

## అందరి సమిష్ఠ కృషితో ఈ విజయం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గత నాలుగు దశాబ్దాలకు పైగా ఆంధ్రప్రదేశ్ లో తన కంటూ సాంకేతిక విద్యారంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సాంకేతికరంగ విద్యార్థినీ విద్యార్థులకు బంగారు బాటలు వేస్తూ అందరి మన్ననలను అందుకుంటోంది.నాక్ ఎ ప్లస్ ను, ఎన్ బి ఎ అక్రిడిటేషన్ ను సాధించి తన సాధికారత చాటుకుం ది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్స రము నిర్వహించేటువంటి సర్వేలో బాపట్ల ఇంజనీ రింగ్ కళాశాల జాతీయస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలో నూ ప్రత్యేక గుర్తింపును పొందింది. జాతీ యస్థాయిలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో 165 వస్థానం లోను ,ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎనిమిదవ(8) స్థానం లోను మరియు పరిశోధనా పురోభివృద్ధి లో నాలుగవ స్థానంలోనూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నిలవటం విశేషం. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ స్టేటస్ ను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు పది సంవత్సరాలు పొడిగించారు . ఈ సందర్భంగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలకు పూర్వ వైభవం సంతరించుకోవటం చాలా సంతోషంగా ఉందని, అందరి సమిష్టి కృషితో ఈ విజయాలను సాధించామని అన్నారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మానం నాగేశ్వరరావు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది అందరికి తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా// షేక్ నజీర్ మాట్లాడుతూ ఇటీవల బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల సాధించిన విజయాలు మరింత బాధ్యతను పెంచాయని, భవిష్యత్తులో చక్కటి సమన్వయంతో మరెన్నో విజయాలను సాధిస్తామని అన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన రాయపాటి జగధీష్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని విద్యార్థి జేఏసీ అధ్యక్షులు రాయపాటి జగధీష్ మర్యాద పూర్వకంగా కలిశారు. సచివాలయంలో కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పలు విషయాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ హాస్టల్లో సన్న బియ్యం ఏర్పాటు చేయాలని, ప్రకాశం జిల్లా విశ్వవిద్యాలయం త్రిబుల్ ఐటీ రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాలో కలపాలని పారిశ్రామిక రంగంగా ధనకొండను అభివృద్ధి చేయాలని కోరారు. అదే విధంగా అంబేద్కర్ జాతీయ సహకార బ్యాంక్ ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులన్నీ కూడా ఆ బ్యాంకు ద్వారా ఉపాధి నిమిత్తం యువతకు అందించాలని రాయపాటి జగదీష్ కోరగా లోకేష్ కచ్చితంగా మీరు ఇచ్చిన వినతిపత్రంలో అన్ని పరిశీలించి మీకు ఫోన్ చేస్తామని ప్రకాశం జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అన్నారు. నారా లోకేష్‌ను కలిసిన వారిలో విద్యార్థి నాయకులు జిల్లా అధ్యక్షులు కార్తీక్ కరుణాకర్ కృష్ణ సూర్య సాయి తేజ రాము సాయి సురేంద్ర రాజీవ్ అశోక్ పాల్గొన్నారు.

## భూయజమాని సంతకంతో సంబంధం లేకుండా సిసిఆర్ కార్డులు ఇవ్వాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భూ యజమాని సంతకం పని లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులు అందించాలని కోరుతూ భట్టిప్రోలు మండలం పరిధిలో ఓలేరు,దాసరిపాలెం,గోరిగపూడి పెద్దపులివర్రు,భట్టిప్రోలు గ్రామాల్లో ప్రచా రం నిర్వహించి కౌలురైతులు,వ్యవసాయ కార్మికులతో మాట్లాడి సంతకాలు సేకరించారు.బుధవారం ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్ మాట్లాడుతూ సిసిఆర్ కార్డు భూ యజమాని సంతకం నిబంధన తొలగించాలని,గ్రామసభల ద్వారా సిసిఆర్ కార్డులు ఇవ్వాలన్నారు.కార్డు వచ్చిన ప్రతి ఒక్కరికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకులు రుణాలు ఇవ్వాలన్నారు.కొత్తగా వచ్చిన ప్రభుత్వం కౌలురై తులను ఆదుకోవాలంటే,ఇప్పుడున్న సిసిఆర్సి చట్టాన్ని రద్దుచేసి,2011 ఎల్ఇసి చట్టాన్ని తిరిగి అమలు చేసి,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 40లక్షల కౌలు రైతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఈ మహెూద్యమంలో కౌలు రైతులు అందరూ పాల్గొనాలని, కౌలురైతుల సంఘం విజ్ఞప్తి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని, నూటికి 70శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నా రన్నారు. కౌలు వ్యవసాయం లాభదాయకంగా లేకపోయినా, దళిత, వెనుకబడిన తరగతుల వారు ఇతర కులా ల్లోని భూమిలేని పేదలు కౌలుకు సిద్ధమవుతు న్నార న్నారు. రైతాంగం అనేక పోరాటాలు చేసి 2011లో ఎల్ఈసి చట్టాన్ని సాధిం చుకుందని,కానీ 2019లో వచ్చిన వైఎస్.ఆర్.సిపి ప్రభుత్వం పాత కౌలు చట్టాలను రద్దుచేసి,కార్డుకు యజమాని సంతకం తప్పనిసరి చేసి,కొత్త చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు.దీనితో భూ యజమానులు సంత కం పెట్టటానికి ముందుకు రావడం లేద న్నారు. అందువలన కార్డుల సంఖ్య గణనీయంగా తగ్గిపో యిందని,రైతుసంతకం రద్దుచే యాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు సిహెచ్.మణిలాల్, కె.రమేష్, మురు గుడు సత్యనారాయణ,పి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.





# కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అందుకోగలరు

## - ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థులు నేడు బాగా కష్టపడితే చదివితే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోగలరని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు హైస్కూల్ ప్రాంగణంలో బుధవారం జరిగిన మండల స్థాయి స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి డి.వెంకరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమాన్ని సంతనూతలపాడు హైస్కూల్ ఇంచార్జ్ హెచ్‌ఎం ఎన్.ఉమామహేశ్వరి పర్యవేక్షించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో ఉద్యోగులు టాపర్సు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన వారేనని ఎమ్మెల్యే తెలిపారు. ఒక్క విద్యార్థి బాగా కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కోరారు. సంతనూతలపాడు హై స్కూల్ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం మండల స్థాయిలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రారంభించారు. టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్ బ్యాగులు బెల్ట్ షూలు యూనిఫామ్ తదితరువి విద్యార్థులకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పంపిణీ చేశారు. అనంతరం ఎంఈఓ డి.వెంకారెడ్డి హైస్కూల్ ఇంచార్జ్ హెచ్‌ఎం ఉమామహేశ్వరి, సీనియర్ ఉపాధ్యాయులు చెంచయ్యలు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో డిఎస్‌వి ప్రసాద్, ఎంపీపీ బి.విజయ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచులు రంపతోటి అంకారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రసన్నాంజనేయస్వామి హుండీ ఆదాయం 30,40,189

## - హుండీల్లో అమెరికన్ డాలర్లు, దుబాయ్ ఖతర్లు

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు బుధవారం జరిగింది. లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ శైలేంద్రకుమార్ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఈ ఏడాది మార్చి 26 నుంచి ఇప్పటివరకు 97 రోజులకు గాను రూ.30,40,189లు నగదు. 12 అమెరికన్ డాలర్లు 11 దుబాయ్ ఖతర్ లు హుండీ నుంచి ఆదాయం లభించింది. ఈ ఏడాది వార్షిక తిరుణాళ్లకు ముందు మార్చి 13వ తేదీన హుండీ లెక్కించగా రూ. 21,66,561లు వచ్చాయి. గత హుండీ లెక్కింపు కంటే ఈసారి అదనంగా రూ.8,73,628లు లభించినట్లు సహాయ కమిషనర్ టి. సుభద్ర తెలిపారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన హుండీ లెక్కింపు సాయంత్రం 4.30 గంటల వరకు సాగింది. యద్దనపూడి మండలం పూనూరుకు చెందిన భక్తబృందం, ఆలయ సిబ్బంది, అద్దంకి పట్టణ ఔత్సాహిక భక్తులు లెక్కింపులో పాల్గొన్నారు.





# ఆడపిల్లల గౌరవానికి అండగా ఉంటుంది


చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆడపిల్లల గౌరవానికి అండగా ఉంటుందని శాసన సభ్యుడు ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం జనసేన వీర మహిళలు ఎంఎం కొండయ్యను మర్యాద పూర్వకంగా కలుసుకుని, పుష్ప గుచ్ఛం అందజేసి, పూలమాలలు వేసి, దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు అన్యాయం జరిగితే ఎంతవారైనా ఉపేక్షించేది లేదని దోషులకు శిక్ష తప్పదని అన్నారు. ఈపూరుపాలెం ఘటనలో భాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్య క్రమంలో వి భాగ్యలక్ష్మి, వై నాగలక్ష్మి, కాళిక, శిరీష, బి ప్రియ, బూడిద సౌజన్య, పింజల సంతోష్‌కుమార్, బూడిద వరం, షేక్ భాష, షేక్ కాలేష తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ట్రస్టు ఆర్థిక సాయం



చీరాల, మేజర్‌న్యూస్: ప్రమాదవాశాత్తు భవనంపై నుంచి కింద పడి తలకు గాయమైన చిన్నారి వైద్య నిమిత్తం రామానంద ట్రస్టు ఆర్థిక సాయం అందజేసింది. స్థానిక పాపరాజుతోటకు చెందిన అచ్చుల శివశంకర్‌కు తన కూతురు కీర్తి వైద్య ఖర్చుల నిమిత్తం రామానంద సరస్వతి బుధవారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ తన కూతురు భవనంపై నుంచి కింద పడడం వలన తలకు దెబ్బతగలడంతో చీరాలలో ప్రాథమిక వైద్యం చేయించి, మెరుగైన వైద్యం కోసం విజయవాడ హాస్పటల్‌కు వెళ్ళగా మెదడు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు సూచించారని తెలిపారు. వైద్యానికి ఇప్పటి వరకు సుమారు 14లక్షలు ఖర్చు అయ్యిందని, ఆపరేషన్ అనంతరం వైద్యానికి ఇంకా విజయవాడ రెయిన్‌బో హాస్పటల్ కి 3లక్షల వరకు చెల్లించవలసి ఉందని శివశంకర్ వాడరేవు శ్రీరామానంద సరస్వతిని ఆర్థిక సాయం కోరాడు. ప్రైవేట్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసే శివశంకర్‌కు ఆర్థిక స్థోమతను గుర్తించిన స్వామి రామానంద సరస్వతి తమ వంతు సాయంగా రూ. 1.26లక్షల ఆర్థిక సాయం అంద జేసి తమ ధాతృత్వాన్ని చాటుకున్నారు.

# గుమ్మలంపాడుకు తాగునీటి కష్టాలు



- ఐదేళ్ల నుంచి ఆ గ్రామానికి రామతీర్థం తాగునీరు కట్
- నీరు వచ్చే పైప్ లైన్ లీక్ అవడంతో ఐదేళ్ల క్రితం నిలుపుదల చేసిన అధికారులు
- ఆ గ్రామం మొత్తం టిడిపి కావడంతో వైసీపీ పాలనలో నీరు ఆపేశారంటూ గ్రామస్తులు ఆరోపణ
- తాగునీరు రాకపోయినా కన్నెత్తి చూడని అధికారులు
- ఎమ్మెల్యే మీరైనా చొరవ తీసుకొని తాగునీరు అందించాలని గ్రామస్తులు విన్నపం

పామూరు, మేజర్‌న్యూస్: ఆ ఊరు మొత్తం తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామం. అసలే ఆ గ్రామంలో ఫ్లోరిన్ శాతం అధికం. అట్టి ఫ్లోరైడ్ భూతం నుంచి తరిమికొట్టి స్వచ్ఛమైన రామతీర్థం తాగునీరు అందించేందుకు లక్షలాది రూపాయలు వెచ్చించి పైప్ లైన్ ఏర్పాటు చేశారు. పైప్ లైన్ నుంచి తాగునీరు రావడంతో ఆ గ్రామం అంతా ఆనందించారు. అంతలోనే గత ఐదేళ్ల క్రితం ఎస్సీ పాలెం సమీపంలో పైప్ లైన్ లీక్ అయ్యి కాలనీకి వెళ్లే నీరు ఆగిపోయింది. మరమ్మతులు చేయాలని గ్రామస్తులు అధికారులకు తెలియపరిచిన బాగు చేసే నాధుడే కరువయ్యారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ గ్రామం మొత్తం తెలుగుదేశం పార్టీ చెందినవారు అని వైకాపా మండల నాయకులు అధికారులకు తెలియపరచి గ్రామానికి పైప్ లైన్ ద్వారా వెళ్ళే నీరు మరమ్మత్తులు రిపేర్ అయిన వద్ద మరమ్మతులు చేపించకుండా అట్లే నిలుపుదల చేయాలని అప్పట్లో వైకాపా నాయకులు అధికారులకు ఆదేశించడంతో అధికారులు కూడా గత ఐదేళ్ళ నుంచి మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. దాంతో ఆ గ్రామంలో నీటి ఎదటి నెలకొని ఉంది. సురక్షిత నీరు రాకపోవడంతో ఫ్లోరిన్ నీరే తాగే పరిస్థితి ఆ గ్రామంలో దాపురించింది. బాగు చేయాల్సిన అధికారులు వైసీపీ నాయకులు అధికారులు గ్రామానికి నీరు రాకుండా చేశారని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి స్పందించి మరమ్మతులకు గురైన ఎస్సీ పాలెం వద్ద సంబంధిత అధికారులు చేత మరమ్మతులు చేపించి గ్రామానికి రామ తీర్థం తాగునీరు వచ్చేలా కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి జాలర్ల సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్ష సభ్యుల ఎన్నికల ఏకగ్రీవం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి జాలర్ల సంఘం విశ్వనాథపురం సొసైటీ ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో విశ్వనాథపురం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి జాలర్లసంఘం అధ్యక్షునిగా దండ బోయిన అంకయ్య ఉపాధ్యక్షుడిగా కోడి శ్రీను కార్యదర్శిగా గొడుగు శ్రీను లు ఏకగ్రీవంగా ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం ఆ సంఘానికి సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఆరుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు కే.శ్రీనివాసులు, కలకండ ఆంజనేయులు, కే.నారాయణ, జిసిహెచ్ పెద్ద అంకయ్య, వి.శ్రీను అనువారలను సభ్యులుగా ఏకగ్రీవంగా ఆ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్.వి.ఎస్ వర్షిణి ఎన్నికలను నిర్వహించి సభ్యులచే ఎన్నికలు నిర్వహించారు.

# ఎడిగా బాధ్యతలు స్వీకరించిన షియా నాయక్



కంభం, మేజర్‌న్యూస్: మార్కాపురం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పని చేస్తున్న ఎస్.షియా నాయక్ కంభం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఆదనపు భాద్యతలు స్వీకరించారు. ఆయనకు ఆయనకు పలువురు నాయకులు, అధికారులు శాలువా పూల మాలతో అభినందనలు తెలియజేశారు.



# కెజిబివి ఆకస్మిక తనిఖీ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పాఠశాల రీజనల్ జాయింట్ డైరెక్టర్ రామలింగేశ్వర రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. బుధవారం మండలంలోని మోటు మాల గ్రామ పరిధిలో ఉన్న కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులు నడిగి పళ్ళు వివరాలు సేకరించారు. కేజీబీవీ రికార్డులను పరిశీలించి నిర్వహణ పనితీరును గమనించారు. విద్యార్థులతో మాట్లాడటం, విద్యార్థులకు కిట్లు పంపిణీ జరిగిందా అని అడిగి, ఉపాధ్యాయ సిబ్బంది అన్ని సబ్జెక్టులకు ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకంపై విద్యార్థుల నుండి ఆరా తీశారు. సిలబస్ సకాలంలో పూర్తయిందా లేదా అని పరిశీలించారు. విద్యార్థుల సమాధానాలకు ఆర్జెడి చాలా సంతోష పడి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలోఒంగోలు ఎంఈఓ కిషోర్ బాబు, కొత్తపట్నం మండల విద్యాశాఖ అధికారిని- 2 టి.పద్మావతి, కేజీబీవీ ప్రిన్సిపాల్ అరుణకుమారి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రూ.62 వేల విలువ కలిగిన విత్తనాలు సీజ్

కంభం, మేజర్‌న్యూస్: మండలంలో విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ మాట్లాడుతూ కంభం మండలం వ్యవసాయ అధికారిణి డి.స్వరూప, జిల్లా రైతు శిక్షణ కేంద్రం ప్రత్యేక అధికారి ఎస్.రామ్మోహన్‌లో వ్యవసాయ దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మండలంలోని ఆరు దుకాణాలను తనిఖీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేకుండా అనుమతి పత్రాలు లేకుండా అమ్మకాలు చేస్తే చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. మండలంలో ఒక ప్రైవేటు దుకాణంలో సరైన అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా నిల ఉంచిన వరి విత్తనాలైనా ఎన్నారై, అన్నపూర్ణ కంపెనీలకు చెందిన సుమారు రూ.62,300లు విలువ కలిగిన 1390 కేజీల వరి విత్తనాలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు.

## అల్లూరి జయంతి వేడుకలను జయప్రదం చేయండి

### - మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గురువారం మండల టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించ నున్నట్లు మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) కూటమి శ్రేణులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం టిడిపి కార్యాలయంలో నిర్వహించు కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు పాల్గొనాలని వెంగయ్య పిలుపునిచ్చారు.



## పేద మహిళలకు మార్పు సంస్థ సాయం

చీరాల, మేజర్ న్యూస్: మార్పు సంస్థ ఆధ్వర్యంలో పేద మహిళలకు మరియు దివ్యాంగులకు నూతన వస్త్రాల బహుకరణ నిర్వహించారు. వేటపాలెం మండలం లెప్రసీ కాలని, సర్వోదయకాలని, అక్కాయిపాలెం, సిలోన్ కాలనీలోని పేద మహిళ లకు బుధవారం నూతన వస్త్రాలను సంస్థ ప్రతినిధి మార్పు గ్రెగోరి బహుకరించారు. ఈ సందర్భంగా మార్పు గ్రెగోరి మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించామని గుర్తు చేశారు. గతంలో మెడికల్ క్యాంపులు, విపత్తుల సమయంలో నిత్యవసర వస్తువులు, మెడికల్ కిట్టులు, విద్యకు ఆర్థిక సాయం తదితర సేవా కార్య క్రమాలను మార్పు సంస్థ నిర్వహించిందని గుర్తు చేశారు. పేదలకు సాయం చేసేందుకు మార్పు సంస్థ ఎల్లప్పుడు సిద్ధంగానే ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమంలో ఫాధర్ మార్పు నరేష్, రెవ.ఫాధర్ సిపి లాజర్, రెవ.ఫాధర్ కరుణాకర్, రిటైర్డు ప్రిన్సిపాల మార్పు విన్సెంట్‌పాల్, చేగూడి సురేష్, జోతుల ప్రకాష్, దేవరపల్లి దిలీప్, మార్పు సంస్థ కోఆర్డినేటర్ చేగూడి జాన్సన్, పార నాగేశ్వరరావు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భారత న్యాయ వ్యవస్థలో క్రొత్త అధ్యాయం

### - బిట్స్ కాలేజిలో న్యాయ చట్టాలపై అవగాహన

పొదిలి, మేజర్‌న్యూస్: బిట్స్ కాలేజీలో భారతీయ న్యాయవ్యవస్థలో కొత్త అధ్యాయం మీద అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాలేజీ యండి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొని ప్రసంగిస్తూ ప్రస్తుతం బ్రిటిష్ వలస పాలన నుండి ఇప్పటి వరకు కొనసాగుతున్న న్యాయ చట్టాలు కనుమరుగైనవని, దేశీయ పేర్లతో ఈనెల 1న ఆదివారం అర్ధరాత్రి (తెల్లవారితే సోమవారం) నుండి క్రొత్తగా మన దేశంలో "మూడు" కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయన్నారు. స్వాతంత్ర్యము వచ్చి దాదాపు 70 ఏళ్ల తర్వాత క్రొత్తగా దేశీయ న్యాయ చట్టాలు వచ్చాయన్నారు. ఇప్పటి నుంచి ప్రస్తుతం బ్రిటిష్ కాలంనాటి నుండి అమలు అవుతున్న చట్టాలు కాలగర్భంలో కలిసిపోయినాయన్నారు. గత ఏడాది పార్లమెంట్ ఆమోదం పొందిన ఐపిసి స్థానంలో బిఎన్ఎస్, సిఆర్‌పిసి స్థానంలో బిఎన్ఎస్ఎస్, ఐఇఎ స్థానంలో బిఎస్ఎ మార్పులతో ఈ మూడు క్రొత్త చట్టాలు జూలై 1 సోమవారం నాటి నుండి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టం అమల్లోనికి వచ్చిన తరువాత మొట్టమొదటి తొలి కేసు ఢిల్లీ పోలీస్ స్టేషన్లోలో సెక్షన్ 285 క్రింద తొలి కేసు నమోదయిందన్నారు. తెలంగాణాలో హైదరాబాదులో చార్మినార్ దగ్గర ఒక కేసు నమోదయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మార్కాపురంలో వేములకోట గ్రామంలో 103 క్లాస్ 1 కింద హత్య కేసుగా నమోదై ఏపీలో తొలి కేసుగా రికార్డుకి ఎక్కటం గమనార్హం అన్నారు. అమలులోకి వచ్చిన మూడు క్రొత్త చట్టాలపై మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత న్యాయ చట్ట ప్రకారము క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా తీర్పు వెలువడి తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు చార్జ్ షీటు నమోదు చేయాలి. వ్యవస్థీకృత నేరాలు ఉగ్ర చర్యలపై కొత్త చట్టాల స్పష్టత ఇచ్చారన్నారు. ఈ చట్టం ప్రకారం "రాజా ద్రోహం" అనే పదము తొలగింపు చేశారు. ఎవరైనా చిన్నారులపై సామూహిక అత్యాచారాలు పాల్పడితే మరణ శిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష విధింపు, కొంతమంది పెళ్లి చేసుకుంటాను అని మోసం చేయడం, చిన్నారులపై ముఖాలపై యాసిడ్ తదితర దాడులు, చిన్నారులపై సామూహిక అత్యాచారం, పెళ్లి చేసుకుంటాను అని తప్పుడు వాగ్దానాలు చేసి శారీరక సంబంధాలు పెట్టుకుని మహిళను వదిలివేయటం, ఇలాంటి నేరాలకు కొత్త కేసులు నిబంధనలు కొత్త చట్టంలో



కఠిన తరం చేశారని ఆమె తెలియజేశారు. భారతీయ శిక్షా స్మృతి ప్రకారం ఐపీసీలో 511 సెక్షన్స్ ఉంటే, (భారతీయ న్యాయ సంహిత)లో 358కి కుదింపు చేశారు. ఒక సెక్షన్ కిందకు ఐపీసీలో 6 నుండి 52 సెక్షన్స్ మధ్య ఉన్న పలు నిర్వచనాలు ఒకే సెక్షన్ కిందకు తెచ్చారు. 18 సెక్షన్స్ ఇప్పటికే రద్దు చేశారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలు శిక్షలకు ప్రాధాన్యమిస్తే నేడు కేంద్ర ప్రభుత్వం న్యాయానికి పెద్ద పీఠం వేశారని విజయలక్ష్మి పేర్కొన్నారు. సెక్రటరీ, కరెస్పాండంట్ డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ బ్రిటీష్ వారు ఆనాటి చట్టాలతో 1908 సంవత్సరంలో స్వాతంత్ర్య సమరయోధుడు అతివాధ కాంగ్రెస్ నాయకుడు బాలగంగాధర తిలక్ పై రాజద్రోహం కేసు నమోదు చేసి మాండలే జైలుకు పంపించారని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2022లో అప్పటి ప్రభుత్వము మాజీ యంపి రఘురామ కృష్ణంరాజుపై దేశ ద్రోహం కేసు నమోదుచేసి చట్టాన్ని దుర్వినియోగం చేశారన్నారు. ఇలాంటి బ్రిటిష్ పాత చట్టాలు అడ్డుపెట్టుకొని ప్రభుత్వాలు ప్రతి పక్ష నాయకులపై కేసులు పెట్టి దుర్వినియోగం చేసినఅనేక సంఘటనలు ఉదహరించారు. కేంద్రం ఈ మూడు దేశీయ చట్టాలు తెచ్చి అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. బిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.నారపుశెట్టి నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా మిషన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక కర్నూలు రోడ్డు నందు గల క్విస్ హైస్కూల్ నందు గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్విస్ సంస్థల చైర్మన్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ గాయత్రి పాల్గొన్నారు. వైస్ చైర్మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి కాలంలో చెట్ల ఆవశ్యకతను, గ్లోబల్ వార్మింగ్, బయోడైవర్సిటీ మొదలైన విషయాలను గురించి తెలియచేశారు. అలాగే క్విస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఆంటోని మేరీ మాట్లాడుతూ నేటి కాలంలో వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రతలో హెచ్చు తగ్గులు, సకాలంలో వర్షాలు పడకపోవటానికి కారణం చెట్లను నరికివేయటం వలన తద్వారా మానవ జీవిత మనుగడకు ముప్పు వాటిల్లుతుందని తెలియచేశారు. కాబట్టి క్విస్ విద్యా సంస్థలనుండి మేము https://www.qishs.edu.in/qis_hs_events.php అనే వెబ్ సైట్‌ను ప్రాంభించామన్నారు. ఈ వెబ్ సైట్ ద్వారా 5 వేలు మొక్కలను నాటాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అలాగే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు






త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: అనంతపూర్ అమరావతి హైవే రహదారిలోని రాజుపాలెం సమీపంలో ఓ కారు వేగంగా వెళుతూ డివైడర్‌ను ఢీకొన్నది. ఆ సంఘటన లో కారులో ఒకసారిగా మంటలు లేచి కారు దగ్ధమైంది కారులో ఉన్న వ్యక్తి డివైడర్ ఉండి కొన్నప్పుడే రెండు కాళ్లు విరిగాయి. వివరాల్లోకెళ్తే పల్నాడు జిల్లామాచర్ల గ్రామానికి చెందిన డి.సైదులు ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లె తమ బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తుండగా రాజుపాలెం గ్రామ సమీపంలోని డివైడర్ను బలంగా ఢీకొట్టింది. దీంతో కారు మంటలు ఒకసారిగా ఎగిసిపడి కారు దగ్ధమైంది. అందులో ఉన్న వ్యక్తి సైదులకు రెండు కాళ్ళు ఇరిగిపోయినట్లు 104 వైద్య సిబ్బంది చెన్నారెడ్డి సమాచారం తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి అగ్నిమాపక యంత్రంతో నీళ్ల కొట్టి మంటలు ఆర్పారు కేసు. నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు త్రిపురాంతకం పోలీసులు తెలిపారు.

## ప్లాస్టిక్ బ్యాగుల వినియోగంపై చర్యలు చేపట్టాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని తగ్గించేందుకు అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని పర్యావరణ ప్రేమి కులు మన్నం త్రిమూర్తులు అన్నారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగుల రహిత దినోత్సవ కార్యక్రమాన్ని స్థానికం పురపాలక సంఘ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించారు. పట్టణ ప్రజా సంఘాలు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రేమికులు రోటరీ మాజీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణకు వినతి పత్రాన్ని అందించారు. ప్లాస్టిక్ సంచల వాడకంపై తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధంపై ఉన్నతాధికారుల నుంచి తమకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారని దాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు వ్యాపారస్తులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. త్వరలోనే అద్దంకి పట్టణంలో ప్లాస్టిక్ బ్యాగుల నిషేధం పూర్తిస్థాయిలో అమలు చేస్తామని కమిషనర్ వెల్లడించారు. అనంతరం ప్లాస్టిక్ బ్యాగుల వాడకం వలన మానవాళికి కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తూ కాటన్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళి సుధాకర్, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళి, కావూరి రఘు చంద్, యు దేవపాలన, పి. శ్రీరామచంద్రమూర్తి , నాగయ్య, భువనేశ్వరి,శ్రీనివాసరావు, రవీంద్రనాథ్, ఊటుకూరి రామకోటేశ్వరరావు, మొదలగువారు పాల్గొన్నారు.

## సంఘటితంగా ఉంటే సమస్యల సాధనకు అవకాశం



అద్దంకి, మేజర్ న్యూస్: ద్విచక్ర వాహన మెకానిక్ లు అంతా ఏకతాటిపై నిలిచినప్పుడే వారి సమస్యల పరిష్కా రానికి అవకాశం ఉంటుందని సంఘ అధ్యక్షులు గోవిందు మేస్త్రీ అన్నారు. టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ ఫ్రెండ్స్ టు వీలర్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మెకానిక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పోతురాజుగండి లోని కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం, గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. గాంధీబొమ్మ కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ హనుమంత్, సీనియర్ ప్రెసిడెంట్ ఎస్ కే మహబూబ్, సభ్యులు హకీం, బషీర్, శేఖర్, బుజ్జి, రవి, రామాంజి,శ్రీను, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.



## పథకం ప్రకారమే భర్తను హత్య చేసిన భార్య, స్నేహితుడు

### - డీఎస్పీ బాలసుందర్రావు

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామాపురం గ్రామంలో అన్నపురెడ్డి ఎల్లమందయ్య చిన్న రంగారెడ్డిని హత్య చేసింది అతని భార్య రాజేశ్వరి, స్నేహితుడు ఇల్లూరి యోసేబ్ అని మార్కాపురం డిఎస్పి ఎం.బాలసుందర్రావు మంగళవారం రాచర్ల పోలీస్ స్టేషన్‌లో విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఆస్తి గొడవలు, భార్య భర్తల మధ్య గొడవలు ఈ హత్యకు కారణమని అన్నారు. చిన్న రంగారెడ్డి మూడో భార్య రాజేశ్వరి, రంగారెడ్డి స్నేహితుడైన యోసేబ్‌తో పథకం రచించి హత్య చేయించిందని ఆయన తెలిపారు. కేవలం తనకు పొలం రాసి ఇవ్వలేదని తన భర్తను అతని స్నేహితుని తోటే చంపించిందని అన్నారు. ఈ హత్యపై విచారణ చేపట్టిన గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీర సోమయ్య, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి ప్రసాద్, రాచర్ల ఎస్ఐ పి.సుబ్రహ్మణ్యం, హెడ్ కానిస్టేబుళ్లు, కేశవరెడ్డి, సురేష్‌లు ఎంతో చాకచక్యంగా విచారణ జరిపి ముద్దాయిలను అరెస్టు చేశారని ఆయన తెలిపారు. కేసును చేదించి ముద్దాయిలను అరెస్టు చేసిన సీఐలను ఎస్ఐని సిబ్బందిని డిఎస్పి బాలసుందర్రావు అభినందించారు.

# పుట్టుకతో వచ్చే లోపాలపై వైద్యాధికారులకు శిక్షణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆదేశాలమేరకు డాక్టర్ భగీరథి యన్.సి.డి. ప్రోగ్రాం అధికారి ఆధ్వర్యంలో జి.జి.హెచ్ మెడికల్ కాలేజీ కాంఫరెన్సెస్ హాల్ ఒంగోలు నందు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు రెండవ బ్యాచ్‌లో సెకండ్ మెడికల్ ఆఫీసర్లకు, స్టాఫ్ నర్స్‌లకు రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పుట్టుకతో వచ్చు లోపాలపై మూడు రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ముఖ్యంగా పిల్లలలో పుట్టుకతో వచ్చేలోపాలు గుర్తించుట తల నుంచి పాదం వరకు చేసే పరీక్ష విధానం అప్పుడే పుట్టిన నవజాత శిశువు వయసు నుండి అంగన్వాడి, కాలేజీ విద్యా ర్థుల వరకు వైద్య పరీక్షలు నిర్వహించి పుట్టుకతో వచ్చే లోపాలను పోషకాహార పెరుగుదల లోపాలు, జన్యుపరమైన లోపాలు, వైకల్యాలు, బరువు తక్కువ గల పిల్లలు, నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, మెల్ల కన్ను, గ్రహణ మొర్రి, వంకర పాదాలు, కంటి శుక్లాలు, వినికిడి లోకం. గుండె సంబంధిత వ్యాధులు వివిధ రకాల అంటు వ్యాధులను గుర్తించి సత్వర చికిత్స అందించుట ముఖ్య లక్షణంగా శిక్షణ కార్యక్ర ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స చేయలేని వారికి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని త్వరిత చికిత్స కేంద్రానికి లేదా ఓపి కేంద్రానికి రెఫర్ చేయాలని తెలిపారు. తదుపరి త్వరిత చికిత్స కేంద్రంలో స్క్రీనింగ్ నిర్వహించి తగువిధంగా చికిత్సలు ఫిజియోథెరపీ రిహాబిలిటేషన్ మొదలగు సర్వీసులను అందిస్తున్నామన్నారు. తదుపరి శస్త్ర చికిత్సల అవసరమైన పిల్లలకి ఉచితంగా ఆపరేషన్లు చేయించబడుతుందన్నారు. అందులో వినికిడి లోపం, మెల్లకన్ను, కంటి రెటీనా పెదవి, నోరు, గుండె పనితీరులో లోపం వంటి పిల్లలకు దాదాపు 8 నుంచి 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స అందించబడుతుంది. అలాగే వినికిడి లోపం గల పిల్లలకి వినికిడి పరికరాలు ఉచితంగా అందించబడును. డిఈఐసి నందు పై వ్యాధులకు ప్రత్యేకమైన తెరపిస్టులు చికిత్సలు, రిహాబిలిటేషన్ అందిస్తారు. ప్రతి ఫెసిలిటీలో అడాలసెంట్ బాల, బాలికల కోసం ప్రత్యేక స్నేహపూరిత క్లినిక్ ను నిర్వహించాలని, బడి బయటఉన్న కౌమార బాలికలకు అనీమియా వ్యాధి హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించి అవసరమైన వారికి ఇంటి వద్దనే నీలం రంగు ఐరన్ టాబ్లెట్లు నెలకు సరిపడా ఇవ్వాలని, నెలకు ఒక్కసారైనా విద్యాధికారి తన పరిధిలోని విద్యాలయాల్లో మెడికల్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించాలన్నారు. అలాగే అన్ని అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలందరికీ మెడికల్ స్క్రీనింగ్ నిర్వహించాలని తెలియజేశారు. సమగ్ర నవజాత శిశువులను స్క్రీనింగ్ చేసే విధానంపై వైద్య సిబ్బందికి మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ కార్యక్రములో డాక్టర్ శ్రీచందు, శిక్షణ నిపుణుడు, చిన్న పిల్లల వైద్య నిపుణుడు, ఆర్.బి.ఎస్.కె. సిబ్బంది మొదలగు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్ వితరణ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నిడమానూరు గ్రామానికి చెందిన కీ.శే.మారెళ్ళ విజయలక్ష్మి జ్ఞాపకార్ధంగా మారెళ్ళ విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారులు టీడీపీ నాయకులు మారెళ్ళ శ్రీనివాసరావు, మారెళ్ళ ఆంజనేయులు అంబేద్కర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకి నోట్ బుక్స్ అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మారెళ్ల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఊదరగుడి శ్రీనివాసరావు, ఇసుక శ్రీనివాసరెడ్డి, భీమవరపు శ్రీనివాసరావు, నలమలపు అంకిరెడ్డి, కనపర్తి ఆంజనేయులు, లెక్కనబోయిన విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 4వ తేది గురువారం ఉదయం 11 గంటలకు ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరుగుతుందని, కావున వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, జడ్‌పిటిసి, కో ఆప్షన్ సభ్యులు మరియు మండల స్థాయి అదికారులందరూ తప్పని సరిగా హాజరుకావాలని ఎంపిడిఓ రాఘవేంద్ర కోరారు.

## పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఎం.ఎం.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గాంధీ నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో షుమారు 125 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎం.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ మక్కెన థామస్ మాట్లాడుతూ కార్పోరేట్ స్కూల్స్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని, విధ్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెచ్.ఎం.చాట్ల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యకమంలో షేక్ సర్ధార్, గొల్లపూడి వెంకట్రావు, గోపవరపు శ్రీను, ముప్పూరి రంగారావు, భాశిం శ్రీనివాసరావు, చలువాది రమేష్, బొక్కా రత్నం, ఉపాధ్యాయులు యం.శివలీల, ఎంవిఐ శైలజ, ఆర్.సుబ్బలక్ష్మి, పి.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు, వికలాంగులకు నూతన వస్త్రాలు అందచేత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని లెప్రసీ కాలనీ, సర్వోదయ కాలనీ, అక్కాయ పాలెం, సిలోన్ కాలనీలోని పేద మహిళలకు, వికలాంగులకు, లెప్రసీ మహిళలకు మార్పు సంస్థ ఆధ్వర్యంలో 180 మంది మహిళలకు నూతన వస్త్రముల బహుకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మార్పు సేవ సంస్థ ప్రతినిధులు మార్పు గ్రెగోరి మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న కార్యక్రమాల గురించి మహిళలకు, యువతకు, గ్రామస్తులకు తెలియచేశారు. లెప్రసీ కాలనీ వారికి గతంలో మెడికల్ క్యాంపులు నిర్వహించామని, విపత్తులు సంభవించినప్పుడు నిత్యావసర వస్తువులు పంపిణి చేశామని, వేటపాలెం ప్రైమరి హెల్త్ సెంటర్ పరిధిలోని ఆషా వర్కర్స్‌కి మెడికల్ కిట్స్ అందించామని, విద్యకు సంబందించి అనేక మంది విద్యార్థులకు చేయూతను అందిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రెవ.ఫాదర్ మార్పు నరేష్ (జెర్మనీ) రెవ.ఫాదర్ సి.ఏ.లాజర్, రెవ.ఫాదర్ కరుణాకర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మార్పు విన్సెంట్ పాల్, బాపట్ల రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు చేగూడి సురేష్, జోతుల ప్రకాష్, దేవరపల్లి దిలీప్, మార్పు సంస్థ కో ఆర్డినేటర్ చేగూడి జాన్సన్, పార నాగేశ్వరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 117వ జీవోను రద్దు చేయండి

### - ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయండి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని పోతలపాడు గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల ఎస్టీయూ శాఖ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్టియు అధ్యక్షులు కే.ఎర్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న 117వ జీవోను రద్దు చేసి, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసినందుకు ప్రభుత్వం స్వీకారం చుట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు యాప్‌ల భారం తగ్గించాలని కోరారు. 2003 సంవత్సరం డీఎస్సీ ఉపాధ్యాయులకు సిపిఎస్ కాకుండా ఓపిఎస్‌ను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో డీఎస్సీ నిర్వహించే లోపు విద్యా వాలంటీర్ల వ్యవస్థను కొనసాగించి బోధన కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. ప్రతి ఎంఆర్‌సికి ఒక జూనియర్ అసిస్టెంట్ పోస్టును మంజూరు చేయాలని, సీనియార్టీ ప్రకారం ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూలను విడుదల చేయాలని, ఉన్నత పాఠశాలకు డేటా ఆపరేటర్‌ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా మైనార్టీ కన్వీనర్ ఎస్.కె మౌలాలి, మండల ఎస్టియు అధ్యక్షుడు కేవి జగన్ బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్కె నజీర్, మండల ఎస్టియు నాయకులు సిహెచ్ కాశయ్య, కె.వి.నారాయణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం నిర్వాహకులు విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అనంతరం విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూశారు. అనంతరం ఎంఇఓ మాట్లాడుతూ ఇటీవల మధ్యాహ్న భోజనం వంట నిర్వాహకులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం భోజనం నాణ్యతా యుతంగా రుచికరంగా ఉండాలని ప్రభుత్వం పియం పోషణ మధ్యాహ్నభోజన పథకం అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు అందుకు అనుగుణంగా వంట నిర్వాహకులు భోజనం అమలు చేయాలని సిబ్బంది పర్యవేక్షించాలని పాఠశాల విద్యార్థినులు నూరుశాతం పాఠశాలలో భోజనం చేసేవిధంగా చూడాలని అదేవిధంగా విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యాబోధన చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా మెకానిక్ డే వేడుకలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పు గుండూరులో మెకానిక్ దినోత్సవ వేడుకలు బుధవారం బైక్ మెకానిక్స్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో ఘనంగి నిర్వహించారు. తొలుత యూనియన్ జెండాను అద్యక్షులు శివకాంతారావు(మెకానిక్ శ్రీను) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెకానిక్ వర్కర్లు అందరు యూనియన్ ఉంటే ఎవరికీ ఏసమస్య వచ్చినా యూనియన్ పరంగా పరిష్కరించు కోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరు యూనియన్‌లో సభ్యులుగా చేరాలని తెలిపారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు. తదుపరి బైక్ ర్యాలీగా బయలు దేరి ఒంగోలులో యూనియన్ ఆద్వర్యంలో జరిగే ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు అత్తంటి సురేష్, ట్రెజరరీ యు.బసవయ్య, కార్యదర్శి షేక్ బాజీ, ఏసు, సుబ్బయ్య, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలి







- ప్రభుత్వ హాస్టళ్ళల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపడాలి
- విద్యా రంగానికి ప్రభుత్వ పెద్ద పీట
- రాష్ట్ర మంత్రి డా. డోల బాలవీరాంజనేయస్వామి
- ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ తమీమ్ అన్సారియాలతో కలిసి భాగ్యనగర్‌లో బధిరుల పాఠశాల సందర్శన
- విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా, వసతులు పరిశీలన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావుతో కలిసి స్థానిక భాగ్యనగర్‌లోని బధిరుల పాఠశాలను సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ను సందర్శించారు. అక్కడి పరిసరాలు, పరిస్థితిని, రికార్డులను, తాగునీటి సదుపాయం, వంట గదిని, టాయిలెట్లును పరిశీలించారు. బాలికలతో ప్రత్యేకంగా మాట్లాడి వారికి లభిస్తున్న సదుపాయాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బధిరుల పాఠశాలలో విద్యార్థులు బాత్రూంకు వెళ్లినప్పుడు ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే తెలియజేసేలా ఒక ఎమర్జెన్సీ బెల్లును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. బాలికల హాస్టల్ లో అదనపు టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, హాస్టల్కు అవసరమైన నీటి వసతి కల్పిస్తామని, ఈ ప్రాంగణంలోని చిల్ల చెట్లను తొలగించి డ్రైనేజి వ్యవస్థను సరిచేస్తామని, ప్రాంగణంలో విద్యుత్ సౌకర్యాన్ని మెరుగుపరుస్తామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఎస్.సి, ఎస్.టి., బి.సి హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. యువతకు నాణ్యమైన విద్యతో పాటు వారిలో నైపుణ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. డి.ఎస్.సికి సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కూడా ఇస్తామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆదేశాల మేరకు బధిరుల పాఠశాలతో పాటు జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన విద్య, మంచి భోజనం అందించేలా పర్యవేక్షణ మరింత పెంచుతామని చెప్పారు. హాస్టళ్లను తరచూ తనిఖీ చేస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చేలా ఫిర్యాదుల బాక్స్‌కు కూడా హాస్టల్లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ బాలికల హాస్టల్ ప్రాంగణంలోని చిల్ల చెట్లన్నింటినీ తక్షణమే తొలగించాలని, మురుగునీరు పారేలా డ్రైనేజి సదుపాయం కల్పించాలని, నీటి సమస్యని తొలిగించేలా అదనపు సంపు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ మాట్లాడానన్నారు. పేద విద్యార్థులకు విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాంగణంలో అవసరమైతే పైన మరో అంతస్థును నిర్మిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా వారి వెంట జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, ఒంగోలు ఆర్.డి.ఓ. జి.వి. సుబ్బారెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# పేద కుటుంబాలకు న్యాయం చేయండి: ఎంపీపీ మూడమంచు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయతీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా నివాసగృహాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్న ఎస్టీ,ఇతర సామాజిక వర్గాల కుటుంబాలకు చెందిన నివాసాల తొలగింపుపై మంగళవారం సాయంత్రం మండలానికి వచ్చిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణను మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు కలిసి పేదకుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఎస్టీ, బిసి, ఇతర కులాలకు చెందిన కుటుంబాలకు గతంలో పట్టాలు మంజూరు చేయగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నట్లు కొందరు నాయకులు దళారులు తయారై అమాయక ప్రజలను మోసం చేసి ప్రభుత్వ పశువులబీడు స్థలాన్ని ఆక్రమించుకుని ప్లాట్లువేసినట్లు చూపించి అమ్మకాలు చేసినట్లు విచారణ జరిపి అటువంటి వారిమీద చర్యలు తీసుకోవాలని గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా చూడాలని జాయింట్ కలెక్టరును ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు కోరారు.

# మెకానిక్ సోదరులకు అండగా ఉంటాం





- సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా
- ఒంగోలులో అంతర్జాతీయ మెకానిక్స్ డే ర్యాలీలో ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: మెకానిక్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. అంతర్జాతీయ మెకానిక్స్ డే సందర్భంగా టు వీలర్ మెకానిక్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు దాయినేని ధర్మ ఆధ్వర్యంలో ఒంగోలులో భారీ బైక్ ర్యాలీని చేపట్టారు. స్థానిక మినీ స్టేడియం నుండి మొదలైన బైక్ ర్యాలీను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల ప్రారంభించారు. కేక్ కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బైక్ తోలు తూ కార్మికులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మెకానిక్ కార్మికుల సంక్షేమానికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఐక్యతతోనే ఎంతటి సమస్యనైనా పరిష్కరించుకోగలమని అన్నారు. ఇదే ఉత్సాహంతో ఐక్యతతో ముందుకెళ్లానని చూసించారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు అత్యధిక సంఖ్యలో మెకానిక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.